భావం లేని గానం భక్తి లేని పూజ వంటిది, దేవుడు లేని గుడి వంటిది.

"భావ రాగ లయాది సౌష్ఠవముచే నిరవధి సుభాత్ములైన త్యాగరాజాదులైన వారెందరో మహానుభావులు" అన్నారు శ్రీ త్యాగరాజస్వామి. ఎందరో వుంటర్నుగాని అందరూ కారని, కొందరు కావందుకోరని శ్రీ నూకలవారి విమర్శ వల్ల అనుకోవలసి వస్తోంది. త్యాగరాజ ప్రధానంగా గాయకుడేనని, భావానికి, సాహిత్యానికి ఆయన ఎప్పుడూ రెండో స్థానమే ఇచ్చారని శ్రీ నూకలవారికి చెల్లడి చేశారు. అది సరి కాదని మనవి.

సంగీతంలో రెండు భావాలున్నాయి. సాహిత్య భావం, రాగ భావం. త్యాగరాజుగారు ఆయా సందర్భాలను బట్టి, కీర్తన స్వభావాన్ని బట్టి రెండు భావాలనూ వాటికి తగిన తాళంతో



ప్రస్తార పద్ధతులు ఏర్పరచారు. తాళంలో అతి నెమ్మదిగాని, అతి వేగం గాని అనుకూలం కావని దేశాది తాళాన్ని ఎన్నిక చేసి దాన్ని మధ్యమ కాలంలో తీవ్రగా నడిపి ఆ సమయంలోనే ఎక్కువ కీర్తనలు చెప్పారు. ఆయన కృతులు భావ రాగ తాళ సమాహారం త్రివేణీ సంగమాలు.

అయితే ఆ మహనీయుని కళను చెడుతూ ఆ సంగీతం నిజ రూపు రేఖలను అంగంగా అందరికీ చూపడం మాత్రమే 'త్యాగయ్య' చిత్రం లక్ష్యం. "ఆయన కచేరీ చేస్తే ఇలా చేస్తారు" అని మేము చెప్పలేదు. గుడివాడలోంచి వచ్చి, మరీ ఒకటి రెండు సార్లు తప్పు ఆయన అసలు గాన సభలు చెయ్యలేదు.

త్యాగయ్య ఎటువంటి సంచర్యంలో, ఎటువంటి మనస్థితిలో కీర్తనలను సంకల్పించారో, ఎలా రూప కల్పన చేశారో మాత్రమే మేము చెప్పజూశాము. శ్రీయుతులు పి. సాంబమూర్తి, విస్సా అప్పారావు, టి.వి. సుబ్బారావు, కల్లూరి వీరభద్రశాస్త్రి, టి.ఎస్. బాలకృష్ణశాస్త్రి మొదలైన ప్రముఖ సంగీత శాస్త్ర నిష్ణాతుల పరిశోధనలు, లేఖనలు పరిశీలించి, పండ గంటల సంగీతం-ఎందరో మహానుభావులు పాడినది విని సంప్రదాయం తెలుసుకుని మరీ ఈ చిత్రాన్ని సంకల్పించాము.

త్యాగయ్య సంగీతం మనకి వేదంలా అనుప్రతంగా శిష్యపరంపర ద్వారా వచ్చింది కాని దేవదేవర్ల ద్వారా కాదు. అంటే ఆయన యిలాగే పాడారు అని ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. అనుప్రతంగా వచ్చినపుడు-అది నేర్చుకున్న మనిషి మనసు, మాటతీరు, గ్రహణశక్తి ధారణ శక్తి, ప్రయోగశైలి ఇన్నిటిని బట్టి మరొకరికి చేరుతుంది. ఆ విధంగా కొన్ని తరాలమీదుగా సంప్రదాయం అనేది ఏర్పడుతుంది. గంగ, గోదావరి కూడా పుట్టిన చోటు నుంచి సముద్రం చేరేదాకా ఒక్కలాగే నడవ్వు. 80 ఏళ్ళ క్రితం విద్వాంసులు పాడిన రీతికీ, జి. ఎన్. బి., మధురమణి, చెంబై ప్రభృతుల రీతికీ ఎన్నో తేడాలున్నాయి.

"శాస్త్రీయ సంగీతం పేరు విని భయపడి పారిపోకండి. అదికూడా చాలా బావుంటుంది" అని శంకరాభరణం చిత్రం ప్రజలకి నచ్చ చెప్పింది. దాన్ని విద్వాంసులు కోప్పడినా, శపించినా ఆ సంగీతం బావుందన్నారు ప్రజలు. త్యాగయ్య సంగీతాన్ని కూడా తేటగా చూపించి సామాన్యులు కూడా ఇది వినేటట్లు చెయ్యాలన్న ఆకాంక్ష, ప్రయత్నమే తప్ప సంప్రదాయాన్ని ఎదిరించి పెడదారి తొక్కించాలన్న ఆలోచన, పొగరు మాకేనాడూ లేదు. కాని త్యాగరాజ కీర్తనలను ప్రాణం, భావం లేకుండా ఎక్కాలంప్పు చెప్పినట్టు పాడించటం మాత్రం బాధాకరమైన విషయం. ఆ పంతాలే నడిచేవాళ్ళు మమ్మల్ని కోప్పడి వదిలేసినా, త్యాగయ్య చిత్రం ప్లాపవాలని దీవించినా అయిందని సంతోషించినా మేమేం బాధపడం. కాని దాదాపు పాతిక మంది కళాకారులు కలిసి చేసిన ఒక మంచి ప్రయత్నంలో రెండుంపావు గంటల చిత్రంలో మంచి సంగతి గురించి ఒక్కమాట కూడా చెప్పకుండా తమకు తోచిన 'తప్పుల తడకల' దాటున ఉండి ఆ దిల్లుల్లోంచే అంతర్దృష్టి చూసి రంధ్రాన్వేషణ చేసి అంతా చెత్త అని తిట్టిపోసే సంస్కారంగల విమర్శకుల్ని చూసి మాత్రం బాధపడుతున్నాము, కాలిపడుతున్నాము. ఆయన తన విమర్శనావేశంలో - త్యాగయ్య పాడుతుండగా శిష్యులు రాసుకోరం, ఆయన కడిపిన గుడుసులం (చిత్రంలో స్పష్టంగా కనిపిస్తుంటగా) అలాంటివి చూపించలేదని కోప్పడ్డారు. ఇంతకీ మేము చేసిన పెద్ద తప్పు-త్రిరాగ కీర్తనలో దైవతం పలికించడం. త్యాగరాజ స్వామి త్రిరాగ కీర్తనలు వేటిలోనూ దైవతం ఉపయోగించలేదు. మేము అది రానివ్వడం పొరబాటే. కాని మాకు ఆదర్శ ప్రాయులైన నాగయ్యగారి త్యాగయ్యలో కూడా అది ఉన్నందువల్ల ఆ ప్రభావంలో పడి ఈ పొరబాటు చేశాము. అంత మాత్రాన త్యాగరాజుకు అపచారం చేశామని, మ్యూజికల్ మ్యుటిలేషన్ అని ఖండించడం సబబుకాదు. తాళం పేరిట రాగం, సులువు పేరిట సాహిత్యాన్ని మోతాది మోతాదుగా చిత్రవధచేసి జనాన్ని బంగారుపెట్టే, చెవరగొట్టే "సంప్రదాయక సంరక్షకులకు" అలా అనే అధికారం లేదు.

బీతోవెన్ గురించి కూడా ఎవ్వరికీ తెలిసిన విషయాలు చెప్పారు శ్రీ సత్యనారాయణగారు. పాశ్చాత్య దేశాల్లో బీతోవెన్ వంటి వారిమీద సినిమా తీస్తే ప్రభుత్వంవారు కూడా అంకెలు విధిస్తారుట నిర్మాతల మీద. అది ఏ దేశమో, ఏ ప్రభుత్వమో కూడా వెల్లడిచేస్తే బాగుండేది.

కీర్తనలు పాడించడంలో సంప్రదాయానికి విరుద్ధంగా వెళ్ళామని నూకలవారు విమర్శించారు. సృష్టి కర్తకి సంప్రదాయం ఏమిటి? త్యాగరాజ కీర్తనలు చెప్పిన రచనావాత కొన్ని దళాలుగా తరతరాల ద్వారా అనుప్రతంగా మనకి లభించిన పాటల వరవడిని పద్ధతిని సంప్రదాయం అంటారు.

స్వయంగా త్యాగరాజు ముఖతః పాట వస్తున్నప్పుడు ఆయన-నూకల వారికి అలవాటైన, ఆయన ఒప్పుకునే తీరులో, ఆయన సంప్రదాయానుగుణంగా పాడాలనడం సృష్టికర్తని శాసించడమే అవుతుంది. అది హాస్యాస్పదం కూడా.